విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 111 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-





## దేవుళ్లతోనే రాజకీయాలా

- దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి
- శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు
- లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా
- వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు
- ప్రస్తుత పరిస్థితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలు
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా

-మిగతా 2 లో



## కాశ్మీర్‌లో నేడు తుదివిడత పోలింగ్

- ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఇసి

న్యూఢిల్లీ,
జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మూడోవిడత పోలింగ్ మంగళవారం జరుగనుంది. ఈ మేరకు ఇసి అన్ని ఏర్పాట్లు చేసింది. మూడో విడత పోలింగ్ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కీలక సూచన చేశారు. ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ జరుగనుంది. తొలి రెండు విడతల్లో రికార్డు స్థాయిలో పాల్గొన్న ఓటర్లకు రాజీవ్ కుమార్ అభినందనలు తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 58.58

-మిగతా 2 లో






## అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏడువేల పోస్టులే భర్తీ
- ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందిస్తాం..
- ప్రస్తుతం 11,062 పోస్టులకు పోస్టులకు రిక్రూట్మెంట్
- 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చాం
- డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,
అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం

-మిగతా 2 లో




## ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్

- రుణామఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇందిరాపార్క్ వద్ద దర్నాలో బీజేపీ నేతల విమర్శలు

హైదరాబాద్,
ఇచ్చిన హామీలు మరిచావా? మరిచిపోయినట్లు నటిస్తున్నావా'.. అంటూ భాజపా శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. రైతు హామీల

-మిగతా 2 లో



## శని,ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటి

- కూల్చివేతలకు ముందు ఓనర్లకు సమయం ఇవ్వరా
- చట్టప్రకారం నడుచుకోక పోతే హైడ్రాపైనే స్టే విధిస్తాం
- హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం
- వచ్చేనెల 15 వరకు విచారణ వాయిదా

హైదరాబాద్
హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్‌పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మీరు ఎందుకు పని చేయాలని ప్రశ్నించింది. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని

-మిగతా 2 లో




## మూసీ సుందరీకరణకు హైడ్రాకు సంబంధం లేదు

- మూసీలో మార్కింగ్ కూడా మేం చేపట్టడం లేదు
- ఇదంతా మూసీ రివర్ ఫ్రంట్ కార్యక్రమన్న రంగనాథ్



హైదరాబాద్, మూసీ సుందరీకరణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదన్నారు. మూసీ నది

-మిగతా 2 లో



## నిర్మలాసీతారామన్‌కు ఊరట

ఎన్నికల బాండ్ల కేసుపై హైకోర్టు స్టే

బెంగళూరు,
ఎన్నికల బాండ్ల కొనుగోలు చేయాలంటూ బెదిరింపుల కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు బీజేపీ అగ్రనేతలకు సోమవారం కర్ణాటక హైకోర్టు భారీ ఊరట నిచ్చింది. ఈ కేసు విచారణను నిలిపివేస్తూ.. హైకోర్టు సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల బాండ్ల

-మిగతా 2 లో

## ఇళ్లు ఇస్తామని.. ఇప్పుడు కూలుస్తారా

- మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్
- లక్షన్నర కోట్లు పెట్టి ఏం సాధిస్తారు
- మూసీలో పట్టాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ
- నమామి గంగే ప్రాజెక్టుకే 40వేల కోట్లు
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్,
మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని ఉద్దరిస్తారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో

-మిగతా 2 లో

# దేవుళ్లతోనే రాజకీయాలా

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి నట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గూ తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిపింది. తత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర అపచారం జరిగిన నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో శాంతి హోమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. అలాగే సంప్రోక్షణ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. అందులోభాగంగా ఆనంద నిలయంతో పాటు తిరుమల మాఢవీధుల్లో సైతం సంప్రోక్షణ నిర్వహించింది. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు ఐజీ సర్వ శ్రేష్ఠి త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో శనివారం సిట్ బృందం తిరుమల చేరుకుని.. తన దర్యాప్తును ప్రారంభించింది.

# అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు

(మొదటి తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ ప్రక్రియ నియామక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్స్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో




ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# ఇళ్లు ఇస్తామని..ఇప్పుడు కూలుస్తారా

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ.. 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామి గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమామి గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసింది. ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ.40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ.40వేలుకోట్లు. 50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ.1.50లక్షలకోట్ల ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి. దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ? చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా? అని అడుగుతున్నానన్నారు. మున్సిపల్ మంత్రిగా నేను ఎనిమిదేళ్లు పని చేశాను. కూల్చాల్సి వస్తే.. మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ ఆఫీస్‌ను. కమిషనర్ ఎక్కడ కుసున్నడో.. బుద్ధ భవన్ నాలామీదున్న ఉన్నది. దాంట్లోనే ఎలక్షన్ కమిషనర్ ఉన్నడు. హైడ్రా కమిషనర్ ఉన్నరు. అందులో ఉమెన్స్ కమిషన్ ఉన్నది. మొదట ఆ భవనం కూల్చాలి. రెండోది ఏ జీహెచ్‌ఎంసీ పర్మిషన్‌లు ఇస్తదో.. ఆ జీహెచ్‌ఎంసీ కార్యాలయాన్ని కూల్చాలి. జీహెచ్‌ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది. మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఇక్కడి నుంచే మొదలిపెట్టాలి. నాకు తెలిసి సీఎంకి అవకాశం ఇస్తే.. కొత్తగా కట్టుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం కూలుస్తడు. ఆయనో లక్ష్యం పెట్టుకున్నడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా పెట్టుకున్నడు. సెక్రటేరియట్ చూడంగనే అందరికీ కేసీఆర్ గుర్తుకు వస్తడు. మొన్న గణపతి బొప్ప మోరియా అనుకుంటా వెళ్లారు. అక్కడికి రాంగనే కేసీఆర్ గుర్తుకు వచ్చిండు.. కేసీఆర్ పాటలు పెట్టంగనే ముఖ్యమంత్రికి ఇరిటేషన్ వస్తున్నది. మూసీ బాధితుల ఆక్రందనలు చేస్తున్నా.. ఇబ్బంది పడుతుంటే.. నిన్న మొన్నటి వరకు డైలాగ్‌లు కొట్టిన మీ అధినాయకులు ఎక్కడా? మీ రాహుల్ గాంధీ యేడీ? మీ ప్రియాంక గాంధీ ఎక్కడ? అని ప్రశ్నించారు. కాళేశ్వరం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఒక పంటకు 40లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు. పరిశ్రమలకు 10శాతం నీళ్లు వస్తాయి. హైదరాబాద్ మహానగరంతో పాటు వేలాది గ్రామాలకు తాగునీరు ఇచ్చే ప్రాజెక్టు. హైదరాబాద్ నెత్తిమీద శాశ్వతంగా ఒక కుండపెట్టినట్టే కరువు తీర్చే కల్పతురువు కాళేశ్వరం. కాళేశ్వరం కట్టం తర్వాత వరిసాగులో భారతదేశంలో తెలంగాణ టాప్. ఇది కాళేశ్వరం పుణ్యం కాదా? రూ.లక్షకోట్ల పెట్టుబడితో ఏం జరిగిందంటే.. తెలంగాణ వరిసాగులో టాప్‌గా నిలిచింది' అన్నారు. కాళేశ్వరంతో తాగునీటి సమస్య పోయింది. హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రానే రాదు.

# శని,ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటి

(మొదటి తరువాయి)

అడిగింది. శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని గుర్తు చేసింది. కోర్టు తీర్పుల విషయం కూడా తెలియదా అని తహసీల్దార్‌ను ప్రశ్నించింది. గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా? అని అడిగింది. చట్టప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను హెచ్చరించింది. రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు చెప్పినంత మాత్రాన అక్రమంగా ముందుకు వెళ్లొద్దు. ఇల్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా? ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురి చేస్తారా? అని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించింది. కూల్చివేతకు యంత్రాలు, సిబ్బందిని కోరడంతో సమకూర్చామని బదులివ్వగా.. చార్మినార్ కూల్చివేతకు తహసీల్దార్ యంత్రాలు, సిబ్బంది అడిగితే ఇస్తారా? అని హైకోర్టు ప్రశ్నించింది. హైడ్రా ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముంది?పొలిటికల్ బాస్‌లను సంతృప్తిపరిచేందుకు, పై అధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పని చేయొద్దు. చనిపోయే వ్యక్తిని కూడా చివరి కోరిక అడుగుతారు కదా? ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా? అధికారులు చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారు.. జాగ్రత్త అంటూ హెచ్చరించింది. మూసీపై కూడా 20 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టి పెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది.

## కాశ్మీర్‌లో నేడు తుదివిడత పోలింగ్

(మొదటి తరువాయి)

శాతం పోలింగ్‌తో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతాన్ని పోల్చారు. మొదటి విడతలో 61.38 శాతం, రెండో విడతలో 57.3 శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు. ఓటింగ్ శాతం, అభ్యర్థుల సంఖ్య, ప్రచారం గణనీయంగా పెరగడాన్ని తాము గమినించామని, రెండు విడతల్లోనూ ఎన్నికలను బహిష్కరించడం కానీ, రీపోలింగ్ కానీ చోటుచేసుకోలేదన్నారు. ఓటర్ టర్నవుట్ చరిత్రాత్మకమని చెప్పారు. మూడో దఫా పోలింగ్‌లోనూ గరిష్టంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సెప్టెంబర్ 18, 25 తేదీల్లో మొదటి రెండు విడతల పోలింగ్ జరుగగా, మంగళవారంనాడు 40 నియోజకవర్గాల్లో తుది విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి.

## ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

సాధన కోసం భాజపా ప్రజా ప్రతినిధులు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల దీక్ష చేపట్టారు. రేపు ఉదయం పదకొండు గంటల వరకు జరిగే ఈ దీక్షను ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. అన్నదాతలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, గోడెం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పాల్వాయి హరీశ్‌బాబు దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా ఏలేటి మాట్లాడుతూ రైతులు ఓట్లేస్తే కాంగ్రెస్ గెలిచిందని గుర్తు చేశారు. రుణమాఫీ పూర్తిగా సాధ్యం కాదని తెలిసి కూడా కాంగ్రెస్ నేతలు హామీలు ఇచ్చారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని గతంలోనే చెప్పానని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే పూర్తిగా అమలు చేశారన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి అప్పట్లో కేసీఆర్ కూడా పూర్తి చేయలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి హామీని కూడా ఆయన నెరవేర్చలేదు. రూ.లక్ష రుణమాఫీకి రూ.24 వేల కోట్లు అవసరమైతే.. కేవలం రూ.14 వేల కోట్లు ఇచ్చారు. అని ఈటల అన్నారు.

## నిర్మలాసీతారా మన్‌కు ఊరట

(మొదటి తరువాయి)

కొనుగోలు చేసేందుకు బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, పలువురు బీజేపీ అగ్రనేతలతోపాటు ఈడీ ఉన్నతాధికారులపై బెంగళూరులోని తిలక్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని ప్రత్యేక కోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తిలక్ నగర్ పీఎస్‌లో వీరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసేందుకు వివిధ సంస్థలను బెదిరించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ అగ్రనేతలు, పలువురు ఈడీ ఉన్నతాధికారులపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో వారిపై జ్ఞానధికార్ సంఘర్ష పరిషత్ సంస్థ సహ అధ్యక్షుడు అదర్ష్ అయ్యార్ తిలక్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదును స్వీకరించేందుకు ఆ స్టేషన్ పరిధిలోని పోలీసులు అభ్యంతరం తెలిపారు. దాంతో గతేడాది ఏప్రిల్‌లో చట్టసభ ప్రతినిధుల కోర్టును ఆయన ఆశ్రయించి.. పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఈ కేసు విచారణ నిలిపి వేసేలా ఆదేశాలు జారీ చేయాలంటూ బీజేపీ కీలక నేతలు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. దాంతో సోమవారం హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల బాండ్ల బెదిరింపుల కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఈడీ ఉన్నతాధికారులు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కర్ణాటక బీజేపీ అగ్రనేతలు నళిని కుమార్ కటిల్, విజయేంద్రలకు వ్యతిరేకంగా పోలీసులకు అదర్ష్ అయ్యార్ ఫిర్యాదు చేసిన విషయం విదితమే.

## మూసీ సుందరీకరణకు హైడ్రాకు సంబంధం లేదు


(మొదటి తరువాయి)

పరిధిలో నివసిస్తున్న వారిని హైడ్రా తరలించడం లేదని, నదిలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టడం లేదన్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని, మూసీ సుందరీకరణ అనేది ప్రత్యేక ప్రాజెక్టని చెప్పారు. దానిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతోందని వెల్లడించారు. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఆందోళనలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ ఇచ్చారు. నదీ పరివాహక ప్రాంతంలో నివాసితుల భద్రత, పునరావాసం, కూల్చివేతలకు సంబంధించిన వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, కమిషనర్ కొన్ని ముఖ్యమైన వివరాలను వెల్లడించారు. మూసీ నదికి ఇరువైపులా జరుగుతున్న సర్వేలు హైడ్రాకు సంబంధించినవి కాదని స్పష్టంగా అవగాహన చేయాలని కోరారు. ఈ సర్వేలు హైడ్రా చట్టం లేదా ప్రాజెక్టుకు సంబంధించినవి కాదని తెలిపారు. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను హైడ్రా తరలించడం లేదని ఆయన స్పష్టం చేశారు. నివాసితులపై జరుగుతున్న ఇబ్బందులు తప్పనిసరిగా నివారించబడాలని హైడ్రా సంస్థ భావిస్తోందన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఎలాంటి ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని ఆయన తెలిపారు. ఇది నివాసితుల కష్టాలను, అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేయబడిన నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్నదని, ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంతాన్ని అందంగా మార్చడం, పర్యావరణ సురక్షణపై దృష్టి సారించడం ద్వారా స్థానిక ప్రజలకు ప్రయోజనాలు అందించడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ ప్రకటనలు, వాస్తవాలను స్పష్టం చేసేందుకు, ప్రజల భద్రతా ఆశలపై హైడ్రా సంస్థ కట్టుబడినట్టు తెలియజేయడానికి ఒక ప్రయత్నమన్నారు. ప్రజలు భద్రత కోసం కృషి చేయాలని, వాటిని మరింత నిశ్చితంగా, సహాయకరంగా చూడాలని కమిషనర్ కోరారు. ప్రజల, హైడ్రా సంస్థ మధ్య అనుబంధాన్ని మెరుగుపరచడం, స్థానిక అభివృద్ధికి దోహదం చేయడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని.. ఆయన సూచించారు.

# రైతులకు పీఏసీఎస్ చేయూత

సహకార సంఘం అభివృద్ధికి ప్రతి రైతు తోడ్పడాలి

పీఏసీఎస్ ఛైర్మెన్ మేరుగు కృష్ణ గౌడ్



ప్రజా స్వేచ్ఛచేర్యాల: రైతులకు అన్ని రకాల రుణాలు అందించి వారికి పీఏసీఎస్ ద్వారా చేయూతనందిస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ మేరుగు కృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మహాజన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి బ్యాంకు మేనేజర్ సంపత్ కుమార్, సూపర్వేజర్ మహేష్,పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఛైర్మెన్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... రైతులను అన్ని విధాలుగా ఆదుకొని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లక్ష్యమని అన్నారు. పీఏసీఎస్ ద్వారా కోట్ల వరకు రైతులకు వివిధ రకాల రుణాలు ఇచ్చామన్నారు.. గతంలో పీఏసీఎస్‌లో రుణాలు తీసుకోవడానికి చాలా ఇబ్బందులు పడే వారని నేడు రైతులు ఆసక్తి చూపుతున్నారని వివరించారు. ఇందుకు ప్రధాన కారణం పీఏసీఎస్‌పై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించామన్నారు. సంఘంలోని సభ్యులు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి వారి కుటుంబాల అభివృద్ధిని మెరుగుపరచడమే ఈ సహకార సంఘాల లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం సహకార సంఘాలను ఏ మాత్రం పట్టించుకోలేదని అన్నారు. సహకార సంఘం అభివృద్ధికి ప్రతి రైతు తోడ్పడాలని ఛైర్మెన్ సూచించారు. సొసైటీ ద్వారా .రైతులకు అందాల్సిన సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు సకాలంలో అందుతున్నాయాని పేర్కొన్నారు.రైతు బందు, రైతు భరోసా ముఖ్య ఉద్దేశం. రైతుల ఆలోచన విధి విధానాల గురించి చర్చించడం, రైతు సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు చేర్యాల డిసిసి బ్యాంకు లోని రుణాలు తీసుకున్న 740 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ వెలుగల శ్రీనివాస్,డైరెక్టర్లు కొమ్మురవి, బత్తిని నర్సిహులు, బోడిగం జ్యోతి,బైకని కమలాకర్, పర్వటకం మాధవరెడ్డి,దేవరాయ నర్సిహులు,కొమ్ముల బాల్ నర్సయ్య, మల్లిగారి వసంత,తాళ్లపల్లి నర్సయ్య గుప్త,ఉడుముల బాల్ రెడ్డి,సంఘ సభ్యులు,రైతులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలి: లక్ష్మీ నివాస్




ప్రజా స్వేచ్ఛ శంషాబాద్, శంషాబాద్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శంషాబాద్ మండల్ టీఎస్ఎస్వో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎస్ఎస్వో రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ, “సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థుల్లో ఉంటుంది. ప్రజలు, యువత సామాజిక స్పృహను అలవార్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ప్రజలంతా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలి. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది, కాలుష్యం మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారతాయి. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాలలో మొక్కలు నాటాలి,” అని సూచించారు.

## అత్యాచారాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

– జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ చేర్యాల: అత్యాచారాలకు పాల్పడే వారిని వదిలే ప్రసక్తే లేదని జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామంలో మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను ఫోన్లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ... ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. ఈ విషయంలో చేర్యాల సీఐ,ఎస్ఐలకు ఫోన్ చేసి బాధితురాలికి వైద్యం అందేలా చూస్తూ నిందితునిపై కఠినమైన కేసులు పెట్టి శిక్షపడేలా చూడాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి విషయాల్లో ప్రజలు సంయమనం పాటించాలని చట్టం తన పని తాను చేసుకుంటూ బాధితులకు న్యాయం చేస్తూ నిందితులను కఠినంగా శిక్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఆరోగ్యాలు బాగుండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

– సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి సత్తయ్య గౌడ్





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ చంపాపేట ప్రధాన రహదారిలోని ఓనస్ రోబోటిక్ మరియు ఓనస్ హార్ట్ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 5 కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిఎస్పి సత్తయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో తినే పదార్థాలు వల్ల అనేక రోగాలు వస్తున్నాయని దానికి తోడు గుండెపోటు అధిక మందిలో వస్తుందని ప్రతినిత్యం వ్యాయామం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుటకు నిత్యం ఒక గంట సేపు యోగా వాకింగ్ వ్యాయామం చేయటంతో పాటు ఆరోగ్య పరమైన భోజనం తీసుకోవాలన్నారు. ఓ నస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు ఎండి డాక్టర్ బాలరాజ్ నాయుడు మాట్లాడుతూ 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేయించుకొని తగిన సూచనలు పాటించాలన్నారు. ప్రతినిత్యం 30 నిమిషాలు వ్యాయామం చేసుకోవాలని నాన్ వెజ్ చికెన్ మటన్ తినవద్దని పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రతినిత్యం ప్రతి ఒక్కరు గంటసేపు వ్యాయామంతో పాటు ఆహార నియమ నిబంధనలు పాటించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ రామానాయుడు, డాక్టర్ లక్కీ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ రవి కిరణ్ ,సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పల్లాకు లేదు

– రైతుల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత కొమ్మూరిదే

–కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మురవి



ప్రజా స్వేచ్ఛ చేర్యాల: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గాని జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గోదావరి ఎస్ఆర్ఎస్ పి అధికారులను ఆదేశించిన వెంటనే తపాస్ పల్లి రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసి డ్యాం ను నింపారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్మురవి మాట్లాడుతూ.. తపాస్ పల్లి జలాలను ఆలేరు నియోజకవర్గానికి మళ్లించడం లేదని కాదల్చుకొని టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారలు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులపై కొమ్మురవి ఫైర్ అయ్యారు. గత పాలకుల నిర్లక్ష్యం వలెనే తపాస్ పల్లి రిజర్వాయర్ నీటి జలాలు సిద్దిపేటకు తరలించడంలో బీఆర్ఎస్ నాయకులు ముఖ్య పాత్ర పోషించారని అలాంటి నాయకులు తపాస్ పల్లి డ్యాం గురించి కానీ నీటి జలాల గురించి మాట్లాడడం సిగ్గుచేటని హెచ్చరించారు. ఆనాడు లేని సోయి ఈనాడు రావడం దయ్యాలకు వేదాలు వల్లించినట్లుగా ఉందని కొమ్మురవి ఆశ్చర్యపోయారు. రైతులు రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అందుకు 18,000వేల కోట్ల రుణమాఫీ దిశగా చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు ఉన్న ఎమ్మెల్సీ నేటి ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆనాడు గోదావరి జలాలను మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాదాలు కడిగి నీళ్లను మళ్లించి ఇక్కడి రైతుల పొట్టను కొట్టిన ఘనతను మర్చిపోయారా అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇలాంటి అనవసరపు మాటలు మాట్లాడితే రైతులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ప్రాంత రైతంగానికి ప్రజలకు మీరు చేసిన అరాచకాలు, అవినీతి జలదోపిడి అన్ని ఆధారాలు ఉన్నాయని సరైన సమయంలో గుణపాఠం చెపుతామని పేర్కొన్నారు. ఇకనైనా దొంగ ప్రకటనలు మానుకొని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములై నిజాయితీని చాటుకోవాలని తెలిపారు. లేదంటే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని తెలిపారు. ఈ సమావేశంలో, పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పిఏసిఎస్ చైర్మన్ మేరుగు కృష్ణ, కౌన్సిలర్ తార -యాదగిరి, పిఏసిఎస్ డైరెక్టర్ మాధవరెడ్డి,రాంపూర్ మాజీ సర్పంచి శంకర్ గౌడ్,వేచరేణి మాజీ సర్పంచి జ్యోతి-వెంకటేష్,భూమని బాలరాజు, బండ కనకయ్య, తాళ్లపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కానివారికి గుడ్‌న్యూస్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్, సెప్టెంబర్ 30

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన అంశాల్లో రైతు రుణమాఫీ ప్రధానమైనది. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతు రుణమాఫీ హామీని నెరవేర్చేందుకు కృషి చేశారు. మూడు విడతల్లో రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసింది. మొదటి విడతలో లక్ష, రెండో విడతలో లక్షన్నర, మూడో విడుతలో రెండు లక్షల మేర రుణమాఫీ చేసింది. అయితే కొన్ని కారణాల వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లలో పేర్లు తప్పు కారణంగా కొందరు రైతులకు రుణమాఫీ కాలేదు. రేషన్ కార్డు ఉన్న వారికి రుణమాఫీ అవుతుందని రుణమాఫీలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఉంది. దీంతో రేషన్ కార్డులు లేని కారణంగా మరికొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు.

**-త్వరలోనే గ్రీన్ సిగ్నల్**

ఈ క్రమంలో రుణమాఫీ కానీ రైతులకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డులేని రైతుల రుణమాఫీకి లైన్ క్లియర్ అయ్యింది. దీనిపై క్షేత్ర స్థాయిలో లెక్కలను సర్కారు బయటకు తీసింది. గ్రామాల వారీగా రేషన్ కార్డులేని రైతు కుటుంబాల నిర్ధారణ ప్రక్రియను వ్యవసాయ అధికారులు పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షలకుపైగా రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతులున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఆధార్, బ్యాంకు అకౌంట్‌లో పేర్లలో తప్పులను కూడా అధికారులు సరి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష 20 వేలకు పైగా ఆధార్, బ్యాంక్ అకౌంట్ తప్పులను అధికారులు సరిచేశారు. దీంతో త్వరలోనే రేషన్ కార్డు లేని, ఆధార్ తప్పుల కారణంగా ఆగిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయనుంది. ఇప్పటికే అర్హుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేసింది. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే రైతుల ఖాతాలో డబ్బులు జమకానున్నాయి. ఆధార్ తప్పులు, రేషన్ కార్డులేని దాదాపు 5 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. మొత్తం 5 వేల కోట్లు రైతుల ఖాతాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయనుంది.

**-మూడు విడతలుగా...**

కాగా.. రైతు రుణమాఫీని జూలై 18న ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. మొదటి విడతలో భాగంగా రూ. లక్ష వరకు రుణాలున్న 11 లక్షల 34 వేల మంది రైతుల ఖాతాల్లో రూ. 6 వేల కోట్ల నిధులు జమ చేసింది. జూలై 30న రెండో విడతలో భాగంగా రూ. 1 లక్ష నుంచి రూ. 1.5 లక్షల వరకు రుణాలున్న 6 లక్షల 40 వేల మంది రైతుల ఖాతాల్లో రూ. 6 వేల 90 కోట్ల నిధులు జమ చేసింది. రెండు విడతల్లో కలిపి రూ. 12 వేల 224 కోట్లు విడుదల చేసింది. ఆగస్టు 17న ఇక మూడో విడుతలో భాగంగా రూ. 1.5 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలున్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. అయితే రూ. 2 లక్షలకుపైగా రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు కానట్లు తెలుస్తోంది.కేవలం రూ. 2 లక్షల లోపు ఉన్నవారికే రుణమాఫీ సాయం అందినట్లు సమాచారం.

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో

# ప్రభుత్వ స్పష్టమైన వైఖరి తెలియజేయాలి.

**-ఆస్కాని మారుతి సాగర్**



**కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం ప్రెస్ క్లబ్ వద్ద సోమవారం జరిగిన జర్నలిస్ట్ ల సమావేశం లో తెలంగాణలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని హెదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల గ్రామీణ విలేకరుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ స్పందించి విధాన పరమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి రాష్ట్రంలోని యూనియన్ నేతలతో సంప్రదింపులు జరిపి ఒక రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుని ముందుకు సాగితే బాగుంటుందని అ దిశగా చర్యలు మొదలుపెట్టాలని కోరారు. ఇళ్ల స్థలాల విషయంలో స్వప్రయోజనాల కోసం కొందరు గందరగోళాన్ని సృష్టించి జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారని, ప్రభుత్వమే దీని విషయంలో స్పష్టత ఇచ్చినట్లయితే బాగుంటుందని విషయాన్ని సూచించారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై పలుచోట్ల దాడులు జరుగుతున్నాయని వాటిని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని అటాచడ్ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టులకు దుండిగల్ లోనే ఇళ్ల స్థలాలను కేటాయించే దిశగా ప్రభుత్వంపై తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఒత్తిడి తీసుకొస్తుందని ఈ సందర్భంగా ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిధులతో సూరారంలోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి జర్నలిస్టులకు అందుబాటులో తీసుకువస్తామన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక టీయూడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షుడు సుధీర్ మంకాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా నాయకులు కొలిపాక వెంకట్, మాధగారి సుగ్రీవుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులో శ్రీనివాస్, నర్సింలు, పరంకుశం కృష్ణ, పత్తి మాధవ్, శ్రీగిరి శ్రీనివాస్, ఎర్రోళ్ల బాబు, సురేష్ గౌడ్, శోభన్, కళ్యాణ్, బాన్స్ వాడ వెంకటేష్, జుట్టు సాయి, అనంత రావు, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, గణేష్ రెడ్డి, ఉదయ్, రాజేశ్వర్, న్యూస్ఘామ్ ఇంగ్లీష్ డైలీ జర్నలిస్ట్ యెర్రం పెంటయ్య, నిరుడి శివ, ఐవీ తర్టీఫోర్ శివ, సూరారం శివ,ఇదేనిజం శివ కుమార్,యాకూబ్, రంగు ప్రసాద్ గౌడ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమానికి గంట సంజీవరెడ్డి కి ఆహ్వానం



**ప్రజా స్వేచ్ఛ కేసముద్రం:**
అక్టోబర్ ఆరో తారీకు హైదరాబాదులోని హైటెక్ సిటీ దగ్గరలో గల శిల్పకళ వేదికలో ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గంట సంజీవరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ మరియు రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు సురేందర్ రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శి సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి జాగృతి మహబూబాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సామ రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు






**ప్రజా స్వేచ్ఛ కేసముద్రం:**
కేసముధ్రం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి రాజు పాల్గొని బతుకమ్మ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి నృత్యాలు వేస్తూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, శ్రీనివాస్,మైసయ్య,ప్రవీణ్,రాజు,మున్ని మరియు జూనియర్ కళాశాల అధ్యాపకులు,అధ్యపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా తోటి మిత్రులు.



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి, కేసముద్రం:**
కల్వల గ్రామంలో గణపారపు ప్రభాకర్ ఆనారోగ్యంతో ఇటీవల మరణించగా ఆదివారం ప్రభాకర్ తో చదివిన 10 వ తరగతి మిత్రులు ప్రభాకర్ కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు 5,000 రూపాయలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ స్నేహితులు దయ్యాల యాకన్న,సామల చంద్రశేఖర్, మరాటి ప్రవీణ్,చిలుకూరి రాజు,కొంతం అశోక్,పెద్దారపు అశోక్, బొగ్గుల చంద్రం,సంద రమేష్,చిలుకూరి ఐలేష్,కొమ్మాల మధు, చందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు.



**జనగామ జిల్లా ప్రజా స్వేచ్ఛ**
ఈనెల 29 వ తారీకున చాగల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన జనగామ జిల్లా స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో సెలక్షన్‌లి జరిగాయి. అందులో భాగంగా జఫర్గడ్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అద్భుతమైనా ప్రతిభకనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు డి. అరవింద్,కె. విక్రమ్,కె. హన్సిక,. ఎస్. స్పందన ఈ నలుగురు అక్టోబర్ నెల 3 తారీఖు నుండి 5 తారీఖు వరకు సంగారెడ్డి జిల్లాలో జరగబోయే లిరాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది ఈ విద్యార్థులను ఆదర్శ పాఠశాల జాఫర్గడ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీకాంత్,పీఈటీలు బి రాజు, ఏ శ్రీనాథ్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

### సిసి రోడ్డు పనులను ప్రారంభించిన

## పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి...




**సెప్టెంబర్ 30 ప్రజా స్వేచ్ఛ నర్సంపేట ఆర్సీ :-**
నెక్కొండ మండలం పిట్టకాయల బోడు గ్రామపంచాయతీ పరిధిలోని భగవాన్ తండాలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నాలుగు లక్షల రూపాయలు సీసీ రోడ్డు మంజూరు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,రామాలయ కమిటీ చైర్మన్,కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓ బి సి సెల్జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు రావుల మైపాల్ రెడ్డి,దుద్దిమెట్ల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ రవి. సాయి రెడ్డి పల్లి,మాజీ ఎంపీటీసీ వినయ్ కుమార్, పిట్ట కాయల బోడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్య, రెడ్లవాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల రాజు, దుద్దిమెట్ల రాజు,ఐలయ్య చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ భౌతిక దేహానికి మారం రాము నివాళి



**సెప్టెంబర్ 30 ప్రజా స్వేచ్ఛ : నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన కందకట్ల శ్రీనివాస్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఎసిసీఎస్ చైర్మన్ మారం రాము శ్రీనివాస్ భౌతిక దేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిసీఎస్ చైర్మన్ తో పాటు మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్,ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఈదునూరి యాకయ్య,నెక్కొండ మండల టిఆర్ఎస్ నాయకులు ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, రావుల భాస్కర్ రెడ్డి. కరింగుల సురేష్, దుగ్గి వెంకట్ రెడ్డి, ఈదునూరి వెంకటేశ్వర్లు, డొల్లి రవి నెక్కొండ టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**ప్రజా స్వేచ్ఛ**
హైకోర్టుకు వర్చువల్‌గా హాజరైన హైడ్రా కమీషనర్ రంగనాథ్.. రంగనాథ్‌కు చీవాట్లు పెట్టిన హైకోర్టు ఆదివారం రోజు ఎందుకు కూల్చివేతలు చేశారో చెప్పండి. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేతలు చేస్తున్నారో చెప్పండి. పత్రికలు చెప్పినట్లు వింటున్నారా లేక లా ఫాలో అవుతున్నారా? హైడ్రాకు ఉన్న చట్టబద్దత ఏంటో చెప్పండి.. మీరు చట్టాన్ని ఉల్లగించి కూల్చివేతలు చేస్తున్నారు. ఆదివారం కూల్చివేతలు చేపట్టవద్దని ఇదే హై కోర్టు ఇచ్చిన ఆదేశాలు మీకు తెలియదా?

## ప్రజలకు సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిగిరీ-మోత్కుర్ మెయిన్ రోడ్డు తుక్కాపురం గ్రామ బస్ స్టేజీ వద్ద సోమవారం రోజు ప్రజలకు చైన్ స్నాచింగ్ ,డ్రగ్స్, సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించినారు. అత్యవసర సమయంలో 100కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) ఏఎస్సై పి సైదులు, హెడ్కానిస్టేబుల్ యాకుబ్, పోలీసుకానిస్టేబుళ్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లోని శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**-లింగంగౌడ్ డిమాండ్**




**ప్రజా స్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి**
మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లోని శ్రీ చైతన్య కళాశాల ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని వెంటనే ఆ కళాశాల ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు వెంటనే మూసివేయాలని అఖిల పక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో బ్రాంచ్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకున్నా లక్షలకు లక్షల రూపాయలు వసూలు చేస్తు మౌళిక సదుపాయాలు కూడా కల్పించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. నాలుగు రోజుల క్రితం అయ్యప్ప సొసైటీ లోని అక్షర క్యాంపస్ లో ఫుడ్ పాయిజన్ అయి దాదాపు 120 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. అయినా విద్యా శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని లింగంగౌడ్ ప్రశ్నించారు. అనంతరం ధర్నా చేస్తున్న విద్యార్థులను బలవంతంగా అరెస్ట్ చేసి మాదాపూర్ పోలీసు స్టేషన్ కి తరలించారు ఈ కార్యక్రమంలో తెలంగాణా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, తెలంగాణా స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నర్సింహ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, తెలంగాణా స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు వలమల్ల సూర్య ప్రకాశ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నామ సైదులు మామిండ్ల రవి తదతరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ సిటీ ప్లానర్ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్



కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ
సోమవారంనాడు కూకట్ పల్లి జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీధర్ గౌడ్ ని గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు కలసి ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ తర్వాత వారి శేష జీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ అధ్యక్షులు కే.రాజారెడ్డి, వైస్ చైర్మన్ సమ్మెట ప్రసాద్, జనరల్ సెక్రెటరీ పురాణం విశ్వనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హజ్రత్ ప్రసాద్, కె.వి రామకృష్ణ మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సుమ, రమణ, చక్రపాణి, వి రామ్ కుమార్, కే శంకర్ ఎసిపి శ్రీధర్ గౌడ్ పదవీవిరమణ ఘనంగా సత్కరించారు.

కూకట్ పల్లి విలేజ్ లో హనుమాన్ టెంపుల్ దగ్గర బతుకమ్మ పండుగ సందర్భంగా పాల్గొన్న వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగ రావు



## సీనియర్ సిటిజన్స్ ను గౌరవిద్దాం. సామాజిక ఒంటరితనాన్ని దూరం చేద్దాం..

### -దేవుని గుట్ట తండ మాజీ సర్పంచ్ రాములు నాయక్





జడ్చర్ల ప్రజా స్వేచ్ఛ
సమాజంలో సీనియర్ సిటిజనుల పట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని, సామాజిక ఒంటరితనాన్ని దూరం చేద్దామని దేవుని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాముల నాయక్ పిలువునిచ్చారు. సోమవారం ఈ మేరకు మండల పరిధిలోని దేవుని గుట్ట తాండా గ్రామపంచాయతీ లో సీనియర్ సిటిజన్ వేడుకలను అంగన్వాడి సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులు తదితరులు హాజరైనారు. సీనియర్ సిటిజన్ సమస్య, వారి హక్కులపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫన్నీ బాయ్, స్కూల్ టీచర్ రోజా రాణి, అంగన్వాడీ టీచర్ యాదమ్మ అంగన్వాడి ఆయా జ్యోతి, సీనియర్ సిటిజన్ లక్ష్మణ్, గమ్మి, మల్లమ్మ, చీనాబాయి, బాలు నాయక్, కార్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మీకో న్యాయం.. పేద ప్రజలకు ఒక న్యాయమా?

### -బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్

### -మూసి బాధితుల పట్ల ప్రభుత్వ వ్యవహార శైలి కరెక్ట్ కాదు..



బాలానగర్ ప్రజా స్వేచ్ఛ
హైదరాబాద్ హైదర్షాకోట్లో మూసీ, హైడ్రా బాధితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరైనది కాదని బాలనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ అభిప్రాయపడ్డారు. కొడంగల్లో సీఎం రేవంత్ రెడ్డి కట్టుకున్న ఇల్లు కుంటలో ఉందని, ఆయన తమ్ముడి ఇల్లు ఎఫ్టీఎల్లో ఉందని.. ముందు మీ ఇండ్లు కూల్చుకొని తర్వాత పేద ప్రజల దగ్గరికి రావాలన్నారు. మీకో న్యాయం పేద ప్రజలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. బాధితుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహిస్తున్నదని విమర్శించారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ సర్కార్ దృష్టి సారించాలని హితవు పలికారు. మూసీని ఆక్రమించి భవనాలు కట్టినవారిని అడ్డుకోవట్లేదన్నారు. పెద్దల జోలికి పోవడం లేదు కానీ పేదల ఇండ్లు మాత్రం కూలగొడుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా అని రమేష్ నాయక్ ప్రశ్నించారు.

# ఎస్సి,ఎస్టీల హక్కులను కాపాడే బాధ్యత అధికారులదే



మోత్కూరు ప్రజా స్వేచ్ఛ
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కొండగడప లో తహసీల్దార్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీల హక్కుల కు ఎవరైనా ఇతరులు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కొంటారని ఎవరికైనా ఇబ్బంది అయితే వెంటనే పోలిస్టేషన్ లో పిర్యాదు చెయ్యాలని వారికి ఎస్సి,ఎస్టి విజిలెన్స్ అండగా ఉంటుందని తప్పుడు పిర్యాదులు చెయ్యకూడదని ఇంకా మిమి సమస్యలను ఆయా శాఖలల్లోని అధికారుల కార్యాలయాలల్లో మీయొక్క పనులకు సంబందించిన న్యాయ బద్ధమైన పనులు జరగక ఉన్న వాళ్ళు మీ గ్రామాల్లో జరిగే సివిల్ రైడ్స్ డే కార్యక్రమాలకి అన్ని శాఖల మండల&మున్సిపాలిటీ స్థాయి అధికారులు పాల్గొంటారని మీ సమస్యలను మీ గ్రామంలోకి వచ్చిన అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునే అవసరం ఉందని అన్నారు. తహసీల్దార్ రాంప్రసాద్ అన్ని శాఖల అధికారులకు ప్రోగ్రామ్ కి ముందు రోజుల్లోనే అన్ని శాఖల అధికారులకు అధికారిక లెటర్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలియచేసారు. మోత్కూర్ ఎస్.ఐ నాగరాజు మాట్లాడుతూ గ్రామాల్లో కుల వివక్ష పేరుతో దళితులను ఇబ్బంది పెడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని దళిత యువకులు యువతులు చదువుల్లో ముందుకు పోవాలని చదువుతోనే అంటరాని తనాన్ని పూర్తిగా నిర్మూలించ గలుగుతామణి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్. డబ్లు.ఓ.ఎస్సి బాలికల హాస్టల్ వార్డెన్ రాజాలు బై, ఆ ర్ ఐ సుమన్, స్థానిక కౌన్సిలర్ ఎర్రవెల్లి మల్లమ్మ యాదయ్య, లైన్ మెన్ భాస్కర్, రేషన్ డీలర్, అంగన్వాడీ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, ఎర్రవెల్లి యాదయ్య, తొంట భాస్కర్, తొంట నరేష్, బోడ భాస్కర్, ఎర్రవెల్లి ఐలుమల్లు, ఎర్రవెల్లి నవీన్, ఎర్రవెల్లి మధు ఎర్రవెల్లి పరుశరాములు, ఎర్రవెల్లి నరేందర్, ఎర్రవెల్లి మధు, ఎర్రవెల్లి యాదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పందుల బారి నుండి పంటల రక్షణ పై రైతులకు అవగాహన సదస్సు ...??

### -ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం,



మెదక్ జిలా ప్రజా స్వేచ్ఛ
మెదక్ జిల్లాలోని కోతులు అడవి పందుల బారి నుండి పంటల రక్షణ పై రైతులకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం కొల్చారం మండలం ఏనగండ్ల లో అవగాహన సదస్సు నిర్వహించారు. భారీ శబ్దాలు చేయడం మంకీ గన్స్ వినియోగించడం సోలార్ పెన్సిల్ ద్వారా కోతులు అడవిపందుల బారి నుండి పంటలను రక్షించుకోవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కీటక విభాగ ప్రధాన శాస్త్రవేత్త సునీత అన్నారు. అడవులలో కోతులకు అడవి పందులకు ఆహారం దొరకకపోవడంతో గ్రామాల భరిత పట్టాయి అన్నారు అడవులలో ఫల సాయం లభించే మొక్కల పెంపకం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు అడవులలో ఏడాది పొడవున వివిధ రకాల పండ్లు కాతకు వచ్చేలా చెట్లు పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం వివిధ రకాల పండ్ల మొక్కలను అటవీ ప్రాంతాలలో నాటుతున్నట్లు తెలిపారు. అడవి పందులు కోతుల బారి నుండి పంటల రక్షణ కోసం రైతులు నిరంతరం పంట పొలాలలో శబ్దాలు వచ్చేలా చెట్ల కొమ్మలకు సీసాలను మంకీ గన్స్ వినియోగించడం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ముళ్ళకంచే ఏర్పాటు చేయడం లాంటి పద్ధతులు అవలంబించాలన్నారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ సరిత లు వరి పంటలో వచ్చే ఎండు తెగులు కాండం తొలిచే పురుగు ఉల్లి కోడు సుడిదోమ తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కౌడిపల్లి ఏవో కొల్చారం ఏఈఓ రంగంపేట్, ఇక ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శిక్షణ విద్యార్థులు, రామ రైతులు పాల్గొన్నారు

# కరకగూడెం మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విస్తృత పర్యటన





### -ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి, వంటకాలు బాగాలేదని అసంతృప్తి
### -సీసీ రోడ్లు, పంచాయతీ కార్యాలయాలు ప్రారంభోత్సవం
### -వట్టం వారి గుంపు,చిరుమళ్ళ పంచాయతీలలో సమీక్ష సమావేశం



పినపాక ప్రజా స్వేచ్ఛ
కరకగూడెం మండలం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చోప్పల గ్రామపంచాయతీ శ్రీరంగపురం గ్రామం లోని సీసీ రోడ్లు శంకుస్థాపన చేసి తాటిగూడెం పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ లో నూతన సీసీ రోడ్ల శంకుస్థాపనలు చేశారు.అనంతరం కరకగూడెం గ్రామ పంచాయతీ నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ను ప్రారంభోత్సవం చేశారు. అదే విధంగా అక్కడ నుండీ వట్టం వారి గుంపు, చిరుమళ్ళ గ్రామాలలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. అదే విధంగా వట్టం వారి గుంపు ,చిరుమళ్ళ గ్రామాలలో పంచాయతీలలో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ అధికారులతో సమస్యలకు పరిష్కార మార్గాలను చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ఎన్నో సీసీ రోడ్లు నిర్మించామని, రానున్న రోజుల్లో వట్టం వారి గుంపు , చందా వారి గుంపు గ్రామా పంచాయతీ లలో రోడ్డు లేకుండా చేయడమే తన లక్ష్యం అని అన్నారు. ఈ పంచాయతీలలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న పాత పొడు భూములకు అందరికీ పట్టాలు వచ్చేలగా చర్యలు తీసుకుంటానని చెప్పారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవ వర కుమార్,తహసీల్దార్ నాగ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు హుస్సేన్, కృష్ణ ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మహిళా నాయకులు పోలెబోయిన శ్రీవాణి, వట్టం సమ్మక్క, వివిధ గ్రామాల సర్పంచులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య, యర్రా సురేష్, జలగం కృష్ణ, ఆదివాసి సంఘం నాయకులు గొగ్గలి రవి, భూక్యా రాందాస్, సాగర్, అధికారులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పలుకుబడి ఉన్నోడిదే రాజ్యం..

**-ఓ విజన్ తో అభివృద్ధి ఉండొద్దా..**
**-పైరవీలతో ఇస్టారాజ్యాంగా మలుపులు తిరుగుతున్న డబుల్ రోడ్డు, మురికి కాల్వలు**



మోత్కూరు ప్రజా స్వేచ్ఛ
భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు ఉండాలి తప్ప ఎవరికో ఒకరికి ఇబ్బంది కలుగుతుందని పనులు ఇష్టం వచ్చినట్టు చేస్తే ఎట్లా. 50 ఫీట్లతో నష్టం జరుగుతుందని 40 ఫీట్లకు కాంగ్రెస్ తో సహా అఖిలపక్షం నాయకులు, వ్యాపారులు, గృహాల యజమానులు కలిసి మాట్లాడుకుని అంగీకరించి డబుల్ రోడ్డు, మురికి కాల్వల పనులు మొదలు పెట్టారు. 40 ఫీట్లకు ఇళ్లు, దుకాణాలు తొలగించుకునేలా రోడ్డు పనులు మొదలు పెట్టి 4 ఫీట్లకు మురికి కాల్వలు పోను 36 ఫీట్లకు విద్యుత్ స్తంభాలు నాటారు. విద్యుత్ స్తంభాల అవతలి నుంచి మోరి రావాల్సి ఉండగా చాలాచోట్ల అంటే పలుకుబడి, డబ్బున్నుల్లో తమ పరపతితో ఆ నిబంధనలేవి పాటించకుండా జరగడం లేదు. మున్సిపల్ ఆఫీసర్లు పలుకుబడి, పరపతి లేని సాధారణ ప్రజల ఇళ్లమీదకు జేసీబీలతో వెళ్లి 40 ఫీట్లకు కూలుస్తుండగా.. పరపతి ఉండి నిబంధనలు పాటించని వారి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారి దిరిస్తున్నారు. మున్సిపాలిటీ పేరు చెప్పి వ్యాపారం చేసుకోవచ్చు.. దుకాణాల అద్దెలు, అడ్వాన్స్ లు పెంచొచ్చు... కానీ అభివృద్ధి మాత్రం వద్దనేలా ఉంది కొందరి( అందరు కాదు) వాదన. మున్సిపల్ ఆఫీసర్లు కూడా తమ వాళ్ళవి అంటూ నాయకుల నుంచి ఒత్తులు వస్తున్నాయని ఇలా ఇష్టం వచ్చినట్టు పనులు చేస్తే భవిష్యత్తులో మళ్లీ ఇబ్బందులు తప్పవా. ఇలా ప్లాన్, నిబంధనలు లేకుండా చేస్తున్న పనులతో ఏం ఉపయోగం. ప్రజలు పన్నులు, ప్రభుత్వ సొమ్ముతో చేస్తున్న అభివృద్ధి పనులకు ఒక విజన్ అంటూ ఉండాలి కదా. ప్రస్తుతం కొందరు ఇబ్బంది పడవచ్చు గాని భవిష్యత్తులో మంచి పనులు చేసిన ఆఫీసర్లను, నాయకులను, ప్రజాప్రతినిధులను ప్రజలు మరువరు. ఎక్కువగా ఆస్తి నష్టం జరుగుతున్న వారికి ప్రభుత్వం నుంచి, మున్సిపాలిటీలో ఉన్న వనరులు ముఖ్యంగా వెంచర్లలో మున్సిపాలిటీకి 10 శాతం ల్యాండ్ ఇచ్చారు. మున్సిపాలిటీ తీర్మానంతో ఆ స్థలాల్లో వారికి 75 గజాలో, 100 గజాలో స్థలం ఇప్పించి నష్టాన్ని భర్తీ చేయవచ్చు.

## నూతనంగా ఏర్పాటు చేసిన వాహ్ తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన బండి రమేష్





కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ
కెపిహెచ్బి కాలనీ ఫోరం మాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన వాహ్ తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాట్లను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు రోబోటిక్ కన్స్యూమర్ స్టాల్స్ ఎమ్యూజ్మెంట్ పార్క్ రెస్టారెంట్ కళంకారి వస్త్రాలు అంటే 100 స్టాల్స్ ఏర్పాటు చేశారు ఈ ఎగ్జిబిషన్ నిర్వహణలో తమకు 39 సంవత్సరాల అనుభవం ఉందని నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి భరత్ రెడ్డి తెలిపారు పార్టీ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరావు, ప్రవీణ్, ఫణి ,పొడుగు అప్పారావు, శివ చౌదరి, బచ్చుమల్లి, రజిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి

**-రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు**



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం వినతి పత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో కలెక్టర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయికోటి రాజుమాట్లాడుతూ డీలర్లందరికీ గౌరవ వేతనం చెల్లించాలని అదేవిధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో డీలర్లకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాలని వినత పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. క్వింటాలకు 300 రూపాయల కమిషన్ తో పాటు. 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని అన్నారు. బియ్యం బస్తాల దిగుమతి హమాలీ చార్జీలు ప్రభుత్వం భరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన 20 పైసల కమిషన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం పది పైసలు ఏప్రిల్ 2022 నుండి నవంబర్ 23 వరకు ఏరియల్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో, పట్టణంలో ప్రభుత్వ స్థలంలో రేషన్ దుకాణం నిర్వహణకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఏ సంజీవరెడ్డి, కోశాధికారి పి నాగరాజు, నాయకులు అన్వర్ పాష, శరణప్ప, బొజ్జ నరేందర్, లక్ష్మయ్య, బాబురావు, శ్రీనివాస్, బాలమల్లు, నరేందర్, పారేపల్లి, నాగరాజు, వైద్యుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ అక్కడికక్కడే మృతి...??



మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ
మెదక్ జిల్లాలోని ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన కొల్చారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపి వివరాలు ప్రకారం కొల్చారం గ్రామనికి చెందిన నిరుడి రాములు అనే వ్యక్తి ఈరోజు ఉదయం తన పశువుల పాకలో పాలు పితకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి భార్య మైసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన బడంగపేట్ మేయర్



మహేశ్వరం నియోజకవర్గం ప్రజా స్వేచ్ఛ
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో గల 10వ డివిజన్ పరిధిలోని కుర్మల్ గూడా ఇందిరానగర్ కాలనిలో సోమవారం సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి,మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భద్రమోని రోహిణి రమేశ్, ఏఈఈ వినీల్ గౌడ్, నాయకులు కుల్లా జంపయ్య, హరి, బాలు నాయక్, కవిత, భాగ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన అవధానం





కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ
భావి తరాలకు సాహితీ పరిమళాలు అందించే ఉద్దేశంతో పాటు రేపటి భావిభారత పౌరులైన విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత ప్రాముఖ్యత తెలియజేయడం కోసం భగవద్గీత అవధానం ఏర్పాటు చేశామని కార్యక్రమ నిర్వాహకులు నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు. నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, సత్ జ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం సహకారంతో సోమవారం కుత్బుల్లాపూర్ లోని సత్ జ్ఞాన్ హై స్కూల్ లో యువావధాని, ప్రవచన కర్త యెర్రంశెట్టి ఉమామహేశ్వరరావు చే భగవద్గీత అవధానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా బాధ్యతలు నిర్వహించిన నిర్వాహకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ భావి తరాలకు సాహిత్యంలోని మాధుర్యం, భగవద్గీత ప్రాముఖ్యత తెలియజేసేందుకు తమ సంస్థ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో భాగంగానే భగవద్గీత అవధానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం ఇరువై రెండు సంవత్సరాల ప్రాయంలోనే యువ అవధానిగా, ప్రవచనకర్తగా రాణిస్తున్న ఉమామహేశ్వరరావు భవిష్యత్తులో శతావధాని గా ఎదగాలని ఆకాంక్షించారు. సత్ జ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం కార్యక్రమానికి అధ్యక్షత వహించి అవధానిని ఉద్దేశించి ప్రసంగించారు. ఎంత చిన్న వయసులోనే అద్భుత ప్రతిభను కనబరిచిన అవగానే భవిష్యత్తులో అత్యంత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు, విద్యార్థులు అందరూ అవధారణ మార్గదర్శకంగా తీసుకొని ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలి అని కోరారు. పాఠశాల పిల్లలనే పృచ్ఛకులుగా (ప్రశ్నలు అడిగే వారిగా) పెట్టి ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల విద్యార్థులలో భగవద్గీత పట్ల ఎంతగానో ఆసక్తి ఏర్పడిందని స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం అన్నారు. ఇలాంటి చక్కటి కార్యక్రమం ఏర్పాటుకు తమ పాఠశాలను ఎంపిక చేయడం ఆనందకరమైన అంశమని ఆయన అన్నారు. అవధానం లో పాలు పంచుకున్న అవధానికి, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ అవధాని యెర్రంశెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భగవద్గీతను ప్రతినిత్యం పఠించినట్లైతే తాము చదువుకుంటున్న విద్యలో కూడా మరింత రాణించగలుగుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆగండి ఏకాగ్రతతో అత్యంత అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ అవధానం లో సత్ జ్ఞాన్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పృచ్ఛకులుగా పాల్గొన్నారు. శ్లోక దర్శనం - నికిత, భవ్య శ్రీ, సంఖ్యా దర్శనం - లావణ్య, నవచైతన్య, అంత్యాక్షరి - ప్రభాస్, సాయి గీత, అధ్యాయ వివరణ - యశస్విని, జలహాసిని, అఖండ పఠనం - జాహ్నవి, అఖిల, విలోమ పఠనం - శ్రీ గోదా, నందిని దూబే, అక్షర దర్శనం - హాసిని, గీతిక లు పాల్గొని అవధానికి ప్రశ్నలు సంధించారు. కాగా అప్రస్తుత ప్రసంగంలో కవి విట్టుబాబు పాల్గొని ఆవధానిని పలు ఆసక్తికరమైన ప్రశ్నలు వేసి కార్యక్రమాన్ని రంజింపజేశారు. ప్రాశ్నికులు వేసిన ప్రశ్నలకు అవధాని సమయస్ఫూర్తితో భగవద్గీత శ్లోకాలు ఆలపిస్తూ సమాధానాలు ఇచ్చారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు ను, స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం ను అభినందన పత్రాలతో, ప్రాశ్నికులను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు శరత్ ద్యుతి, అమృత, హరిణి,సంజనలు సభా పరిచయం చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


## రైతు శిక్షణా కార్యక్రమం




మోత్కూరు ప్రజా స్వేచ్ఛ
మండలంలోని పాటిమట్ల రైతువేదిక నందు ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి వ్యవసాయ శాఖ, మోత్కూరు మండలం ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ వ్యవసాయ సహాయ సంచాలకులు డా.బి.జ్యోతి మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు సరియైన గిట్టుబాటు ధర లేనప్పుడు రైతులు తమ ఉత్పత్తులను గిడ్డంగులలో నిల్వ చేసుకోవచ్చు,అట్టి పంట ఉత్పత్తిల నుండి రైతుకు రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలియజేయడం జరిగింది.అలాగే ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త డా.బి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పత్తిపంటలలో జాజురోగం విపరీతంగా వస్తుంది.దీనికి గాను రైతులు 13.0.45 లేదా 19.19.19 మరియు ఆగ్రోమిన్ మాక్స్ ను పిచికారీ చేయవలసిందిగా కొరడమైనది. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.పద్మావతి,మండల వ్యవసాయ అధికారిణి వి.కీర్తి,వ్యవసాయ విస్తరణ అధికారులు,ఎం.అశోక్ కుమార్,టి.గోపినాథ్,ఏ.వేణు, రైతులు పాల్గొన్నారు.

## కిషన్ రాజ్ చౌహాన్ గారును హైదరాబాద్ జిల్లా లెగల్ సెల్ చైర్మన్‌గా నియమించారు




TELANGANA PRADESH CONGRESS COMMITTEE
LEGAL, HUMAN RIGHTS & RTI DEPARTMENT
Ponnam Ashok Goud

ప్రజా స్వేచ్ఛ
పొన్నం అశోక్ గౌడ్ గారు, చైర్మన్, లెగల్ సెల్, TPCC , మరియు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, అధ్యక్షులు, TPCC , కిషన్ రాజ్ చౌహాన్ గారును హైదరాబాద్ జిల్లా లెగల్ సెల్ చైర్మన్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు సంజయ్ కుమార్ గారు, తిరుపతి వర్మ గారు, కన్వీనర్లు మొమిన్ రోషన్ జమీర్ సాహబ్ గారు, నరేంద్ర గారు, మరియు వీ. రవీంద్ర గారు, DRT కోర్ట్ అధ్యక్షుడు నజీర్ సాహబ్ గారు, పి. అభిలాష్ గారు, మల్కాజగిరి లెగల్ సెల్ చైర్మన్, డేవిడ్ రాబర్ట్సన్ గారు, మరియు సోచిరభ్ గారు, మల్కాజగిరి ఉపాధ్యక్షులు, హైదరాబాద్ జిల్లా మరియు మల్కాజగిరి/మెద్చల్ జిల్లా కోర్టుల లెగల్ సెల్ బృందం సభ్యులు గాంధీ భవన్, హైదరాబాద్ లో సెప్టెంబర్ 30, 2024న ఉన్నారు.

## బిజినెస్

## మగువలకు గుడ్ న్యూస్.. దిగొచ్చిన బంగారం ధరలు



బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి గుడ్ న్యూస్.. దేశంలో ధరలు సోమవారం స్వల్పంగా తగ్గాయి. 10 గ్రాముల పసిడి 22 క్యారెట్ల బంగారం ధర రూ.10 దిగొచ్చి.. రూ. 70,940కి చేరింది. ఆదివారం రూ.70,950గా ఉంది. గ్రామ్ ధర ప్రస్తుతం 7,094గా ఉంది. మరోవైపు 24 క్యారెట్ల బంగారం(10గ్రాములు) ధర సైతం రూ.10 దిగొచ్చి.. రూ. 77,390గా కొనసాగుతోంది. ఆదివారం ఈ ధర రూ.77,400గా ఉండేది.1 గ్రామ్?గోల్డ్ ధర రూ. 7,739గా ఉంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర రూ. 71,090, 24 క్యారెట్ల ధర రూ. 77,540గా ఉంది. చెన్నైలో 22క్యారెట్లు రూ.70,940, 24 క్యారెట్ల ధర రూ. 77,390గా ఉంది. కోల్‌కతాలో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,094 పలుకుతోంది. 24 క్యారెట్ల గోల్డ్?.. 77,390గా ఉంది. ముంబయి, పుణె, తిరువనంతపురం సహా పలు నగరాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి.

**హైదరాబాద్‌లో..** భాగ్యనగరంలో ప్రస్తుతం 22 క్యారెట్ల గోల్డ్?ధర రూ. 70,940గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 77,390 వద్ద కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు ఉన్నాయి. ఫెడ్?వడ్డీ రేట్ల కోత వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

**వెండి ధరలు..** వెండి ధరలు కూడా బంగారం బాటలోనే నడుస్తున్నాయి. దేశంలో వెండి ధరలు ఇవాళ స్వల్పంగా తగ్గిపోయాయి. కేజీ వెండి ధర రూ.100 తగ్గి రూ. 94,900గా కొనసాగుతోంది. క్రితం రోజు ఈ ధర రూ. 95,000గా ఉండేది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 1,00,900 పలుకుతోంది. వెండి ధరలు కోల్‌కతాలో రూ.?94,900, బెంగళూరులో రూ. 88,100గా ఉంది.

# 200 బిలియన్ డాలర్ల క్లబ్‌లో మెటా సీఈఓ మార్క్ జుకర్ బర్గ్..!

మెటా సీఈఓ మార్క్ జుకర్ బర్గ్ నికర వ్యక్తిగత సంపద 200 బిలియన్ డాలర్లు దాటింది. తద్వారా గ్లోబల్ బిలియనీర్ల జాబితాలో ఆయన నాలుగో స్థానంలో ఉన్నారు. ఇప్పటి వరకూ ఈ జాబితాలో అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్, ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా సీఈఓ ఎలన్ మస్క్, ఎల్వీఎంహెచ్ ఛైర్మన్ బెర్నార్డ్ అర్నాల్ట్ ఉన్నారని బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తెలిపింది.ప్రపంచంలోకెల్లా అతిపెద్ద కుబేరుడిగా ఎలన్ మస్క్ నిలిచారు. ఎలన్ మస్క్ వ్యక్తిగత నికర సంపద 265 బిలియన్లు, జెఫ్ బెజోస్ సంపద 216 బిలియన్ల డాలర్లు. మెటా సీఈఓ మార్క్ జుకర్ బర్గ్ కు కంపెనీలో వాటా 13 శాతం పెరగడం వల్లే ఆయన వ్యక్తిగత సంపద పెరిగింది. గత జూలై లో మెటా ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం 2023 నుంచి కంపెనీ 134.9 బిలియన్ల డాలర్ల రెవెన్యూ పెంచుకుంది. ప్రపంచ వ్యాప్తంగా మెటాకు నెలవారీగా



400 కోట్ల యూజర్లు ఉన్నారు. మెటా కనెక్ట్ 2024 ఈవెంట్‌లో మార్క్ జుకర్ బర్గ్ స్పందిస్తూ మెటా ఏఐ సెక్సెస్ వల్లే ఆదాయం పెరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ అసిస్టెంట్ వాడకం విస్తృతంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం 500 మిలియన్ల నెలవారీ యూజర్లు పెరిగారని, యూరోపియన్ యూనియన్ వంటి ప్రధాన మార్కెట్లలో మెటా ఏఐ సేవలు ఇంకా ప్రారంభించలేదని చెప్పారు.

# ఫ్లిప్‌కార్ట్‌లో యెజ్డీ అమ్మకాలు

వాహన విక్రయాలను పెంచుకోవడానికి యెజ్డీ కంపెనీ వినూత్నంగా ఆలోచించింది. దీంతో ప్రముఖ ఈ-కామర్స్ వేదిక ఫ్లిప్‌కార్ట్‌లో జావా యెజ్డీ మోటర్‌సైకిళ్లు లభించనున్నాయి. అవును.. ఇప్పటిదాకా స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లు ఇతర కన్స్యూమర్ డ్యూరబుల్స్, గృహోపకరణాలు, దుస్తులు, పాదరక్షలు, కన్స్యూమర్ గూడ్స్ మొదలగునవి అమ్ముతున్న ఫ్లిప్‌కార్ట్‌లో ఇకపై యెజ్డీ అమ్మకాలు జరుగుతాయని సోమవారం ఈ బ్రాండ్ మాతృ సంస్థ క్లాసిక్ లెజెండ్స్ ప్రకటించింది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య ఒప్పందం జరిగిందని, ఇది భారతీయ ప్రీమియం మోటర్‌సైకిల్ మార్కెట్‌లో కీలక పరిణామమని పేర్కొన్నది. ఫ్లిప్‌కార్ట్‌తో జట్టు కట్టడం వల్ల అందులోని 50 కోట్లకుపైగా కస్టమర్లకు తమ బ్రాండ్ చేరువ కాగలదన్న విశ్వాసాన్ని ఈ సందర్భంగా క్లాసిక్ లెజెండ్స్ సీఈవో ఆశిష్ సింగ్ జోషి వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఫ్లిప్‌కార్ట్‌లో యెజ్డీ మోటర్‌సైకిళ్ల కొనుగోలుపై నో-కాస్ట్ ఈఎంఐ, బై నౌ-పే లేటర్ స్కీములు, డౌన్ పేమెంట్ లేకుండా ఈఎంఐ ప్లాన్ల వంటివీ అందుబాటులో ఉంటాయని చెప్తున్నారు. కస్టమర్లు ఎంపిక చేసిన మాడళ్లపై రూ.22,500 విలువైన ప్రయోజనాలనూ పొందవచ్చు. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వినియోగం తదితర మార్గాల ద్వారా వీటిని అందుకోవచ్చు. కాగా, జావా, యెజ్డీ, బీఎస్ఏ శ్రేణిలో క్లాసిక్ మోటర్‌సైకిళ్ల బ్రాండ్లున్నాయి.

# సెహ్వాగ్ రికార్డ్ గల్లంతు చేసిన యశస్వి జైస్వాల్



కాన్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ విజృంభిస్తోంది. నాలుగో రోజు తొలి ఇన్నింగ్‌లో అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగింది. తొలుత ప్రత్యర్థిని 233 పరుగులకే కుప్పకూల్చింది. అనంతరం బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపిస్తోంది. టీమిండియా బౌలర్ల ధాటికి బంగ్లా బ్యాటర్లెవరూ నిలవలేకపోయారు.. ఒక్క మొమినుల్ హక్ మినహా. టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన హక్.. ఒక సిక్సర్, 17 బౌండరీలో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 107 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మిగలిన బ్యాటర్లెవరూ కూడా భారీ స్కోర్ చేయడంలో ఘోరంగా విఫలం అయ్యారు. ఓపెనర్ జకీర్ హసన్ డకౌట్ అయ్యాడు. మరో ఓపెనర్ షద్మన్ ఇస్లాం- 24, కేప్టెన్ నాజ్ముల్ హొస్సేన్ శాంటో- 31, ముష్ఫికర్ రహీం- 11, షకీబల్ హసన్- 9, లిట్టన్ దాస్- 13, మెహదీ హసన్ మిర్జా- 20, తైజుల్ ఇస్లాం- 5, హసన్ మహమూద్- 1, ఖలేద్ అహ్మద్ డకౌట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా దుమ్ము రేపింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ భారీ షాట్లతో బంగ్లాదేశ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. రోహిత్ శర్మ తాను ఎదుర్కొన్న తొలి రెండు బంతులను సిక్సర్లుగా మలచడం అద్భుతః అనిపించింది. 11 బంతుల్లో మూడు భారీ సిక్సర్లు, ఒక ఫోర్‌తో 23 పరుగులు చేశాడు రోహిత్. ఎక్కువ సేపు క్రీజ్‌లో నిల్చోలేకపోయాడు. హసన్ మీర్జా బౌలింగ్‌లో మెహదీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. దీనితో 76 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది భారత్. ఈ మ్యాచ్‌లో ఓ అరుదైన రికార్డును నెలకొల్పింది రోహిత్ శర్మ- యశస్వి జైస్వాల్ జోడి. టెస్టు మ్యాచ్‌లల్లో శరవేగంగా 50 పరుగులను జోడించారు. వారిద్దరి సునామీ ఇన్నింగ్‌కు మూడు ఓవర్లల్లోనే 50 పరుగుల మార్క్‌ను అందుకుంది టీమిండియా. ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఏ టీమ్ అయినా ఇంత వేగంగా 50 పరుగులు చేయడం ఇదే తొలిసారి. గతంలో 26 బంతులకు ఇంగ్లాండ్ 50 పరుగులు చేసింది. ఇప్పుడది మరుగునపడింది. ఇదే మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ తన పేరు మీద మరో సరికొత్త రికార్డును లిఖించుకున్నాడు. శరవేగంగా హాఫ్ సెంచరీ చేశాడు. దీనికోసం అతను ఆడిన బంతులు 31. 31 బంతుల్లో 50 పరుగులు చేసిన మూడో టీమిండియా బ్యాటర్ అతనే. అతని కంటే ముందు వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ 28 బంతుల్లో, లెజెండరీ ఆల్‌రౌండర్ కపిల్ దేవ్ 30 బంతుల్లో టెస్టుల్లో అర్ధసెంచరీ అందుకున్నారు. ఈ క్రమంలో మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ రికార్డును తుడిచిపెట్టాడు జైస్వాల్. గతంలో 32 బంతుల్లో 50 పరుగులు చేశాడు సెహ్వాగ్. ఇప్పుడది కనుమరుగైంది. ఇదివరకు ఆల్‌రౌండర్ శార్దుల్ ఠాకూర్ కూడా 31 బంతుల్లోనే 50 పరుగులు చేసిన టీమిండియా బ్యాటర్ల జాబితాలో ఉన్నాడు.

# హార్దిక్ ఫుల్‌టాస్ వేస్తాడని అనుకోలేదు

**- డేవిడ్ మిల్లర్**



17 ఏళ్ల నిరీక్షణకు ఆ మ్యాచ్‌తో భారత్ తెరదించితే.. ప్రత్యర్థి దక్షిణాఫ్రికాకు మాత్రం అది చేదు అనుభవం మిగిల్చింది. చివరివరకూ విజయం కోసం ఇరు జట్లూ పోరాడాయి. చివరికి టీమ్‌ఇండియా టీ20 ప్రపంచకప్‌ను రెండోసారి సగర్వంగా అందుకొంది. ఫైనల్ ఓవర్‌లో 16 పరుగులు అవసరం కాగా.. క్రీజ్‌లో డేవిడ్ మిల్లర్ వంటి భారీ హిట్టర్ ఉన్నాడు. ఆఖరి ఓవర్‌ను హార్దిక్ పాండ్య వేశాడు. తొలి బంతిని ఫుల్‌టాస్‌గా వేయడంతో సిక్స్ కొట్టేద్దామని మిల్లర్ భావించాడు. కానీ, సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో సఫారీ జట్టుకు ఓటమి తప్పలేదు. ఆ క్యాచ్‌తో మ్యాచ్ తలకిందులైందని బాధపడిన మిల్లర్ ఓ దశలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికేస్తాడని వార్తలూ వచ్చాయి. తన వల్లే దేశం తలదించుకొనే పరిస్థితికి వచ్చిందని అప్పుడు పేర్కొన్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో హార్దిక్ బౌలింగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'గేమ్ ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటుంది. ఆ రోజు హార్దిక్‌పాండ్య వేసిన బంతిని కొట్టే క్రమంలో విభిన్నంగా ఏమీ చేయలేదు. నా టైమింగ్ కూడా బాగానే ఉందనిపించింది. అసలు అతడు అలాంటి ఫుల్‌టాస్ వేస్తాడని అస్సలు ఊహించలేదు. ఫుల్‌టాస్ పడితే ఎలా ఆడాలనే దాని గురించి ప్రాక్టీస్ చేశా. కొన్నిసార్లు మనం అనుకున్నట్లుగా జరగదు. కొద్ది తేడాతో మ్యాచ్‌ను కోల్పోవడం తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తుంది. ఫైనల్‌లో చాలా పోటీ ఉంటుందని తెలుసు. ఆ బంతి సిక్స్‌గా వెళ్లిపోతే మాత్రం మ్యాచ్ మా పక్షం అయిపోయేది. ప్లేయర్లంతా తీవ్రంగా నిరాశపడ్డారు. జట్టును గెలిపించాల్సిన బాధ్యత నాపై ఉంది. కానీ, దానిని పూర్తి చేయలేకపోయా" అని మిల్లర్ వ్యాఖ్యానించాడు.

## స్పోర్ట్స్

## ఉత్కంఠగా మారిన రెండో టెస్ట్ మ్యాచ్
### 26 పరుగుల వెనుకంజలో బంగ్లాదేశ్




భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ లో నాలుగో రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 2 వికెట్లు కోల్పోయి 26 పరుగులు చేసింది. క్రీజులో షాద్ మాన్ ఇస్లాం (7), మోమినుల్ హక్ ఉన్నారు. కాగా.. రెండు వికెట్లను స్పిన్ మాయజాలం అశ్విన్ పడగొట్టాడు. బంగ్లాదేశ్ ప్రస్తుతం 26 పరుగుల వెనుకంజలో ఉంది. కాగా.. భారత్, బంగ్లాదేశ్ మధ్య ఇంకా ఒక రోజు ఆట మిగిలి ఉంది. రెండు, మూడో రోజు ఆట వర్షార్పణం కావడంతో మ్యాచ్ డ్రా అవుతుందని అనుకున్నారు.. కానీ ఇప్పుడు మ్యాచ్ ఉత్కంఠగా మారింది. ఐదవ రోజు బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌ను వీలైనంత త్వరగా ముగించేందుకు భారత్ ప్రయత్నించాలి. ఇంతకుముందు.. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌ను 285 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. దీంతో.. టీమిండియా 52 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత్ ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్ (72), రోహిత్ శర్మ (23), శుభ్‌మన్ గిల్ (39), రిషబ్ పంత్ (9), విరాట్ కోహ్లీ (47), కేఎల్ రాహుల్ (68), రవీంద్ర జడేజా (8), అశ్విన్ (1), ఆకాశ్ దీప్ (12), బుమ్రా (1) పరుగులు చేశారు. బంగ్లాదేశ్ బౌలింగ్‌లో మెహిదీ హాసన్ మిరాజ్, షకీబ్ అల్ హసన్ ఇద్దరు చెరో 4 వికెట్లు పడగొట్టారు. హసన్ మమూద్ ఒక వికెట్ తీశాడు. ఇదిలా ఉంటే.. ఈ ఇన్నింగ్స్‌లో దూకుడు ఇన్నింగ్స్ ఆడిన భారత్.. పలు రికార్డులు సాధించింది. అయితే.. 16 పరుగుల వ్యవధిలో భారత్ 4 వికెట్లు కోల్పోయింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 233 పరుగులకు ఆలౌట్ అయింది.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492